పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మండల పరిషత్ కార్యాలయాన్ని దిగ్బంధించిన మాజీ సర్పంచులు

ఎంపీవో ప్రకాశ్‌కు వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచులు

నల్లబెల్లి, జూలై 4: వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచుల ఫోరం మాజీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మాజీ సర్పంచులు మండల పరిషత్ కార్యాలయాన్ని దిగ్బంధించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నానెబోయిన రాజారాం మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో సర్పంచులు ఐదేళ్లపాటు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఒక్కో మాజీ సర్పంచ్‌కు లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అప్పులు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బిల్లులు విడుదల చేయడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను కలిసి పలుమార్లు వినతిపత్రాలు అందించినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మృతి చెందిన సర్పంచుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీవో కూచన ప్రకాశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు చింతపట్ల సురేశ్‌రావు, రత్నాకర్‌రావు, మామిండ్ల మోహన్‌రెడ్డి, చీకటి ప్రకాశ్, ఊరటి అమరేందర్‌రెడ్డి, లావుడ్యా తిరుపతి, గూబ రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మండల ప్రత్యేక అధికారులు

వర్ధన్నపేట/నర్సంపేటరూరల్/రాయపర్తి/గీసుగొండ/పర్వతగిరి, జూలై 4: ఎంపీపీల పదవీ కాలం ముగియడంతో మండల ప్రత్యేక అధికారులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వర్ధన్నపేట మండల ప్రత్యేక అధికారిగా వ్యవసాయ శాఖ ఏడీఏ సురేశ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరమణ, కార్యాలయ అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నర్సంపేట మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మిని నియమించారు. ఈ మేరకు ఆమె పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు కార్యాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో సునీల్‌కుమార్‌రాజ్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు సంతోష్‌బాబు, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు. అంతేకాకుండా రాయపర్తి మండల ప్రత్యేకాధికారిగా జిల్లా మత్స్యశాఖ అధికారి పందిర్ల నరేశ్‌కుమార్‌నాయుడు ఎంపీడీవో కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీడీవో కిషన్ నాయక్, ఎంపీవో తుల రామ్మోహన్, సూపరింటెండెంట్ జానకీదేవి, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గీసుగొండ మండల ప్రత్యేక అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డి.సురేశ్ మండల పరిషత్ కార్యాలయంలో విధుల్లో చేరగా కార్యాలయ అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పర్వతగిరి మండల ప్రత్యేక అధికారిగా డీసీవో సంజీవరెడ్డి బాధ్యతలు చేపట్టారు. అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

'ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించాలి'

గిర్మాజీపేట, జూలై 4: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ ఏటా ఇన్‌స్పైర్ అవార్డ్స్‌పై ఉన్నత పాఠశాలల విద్యార్థులు, గైడ్ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు టీ-శాట్ ద్వారా ప్రత్యేక్ష ప్రసారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తప్పక వీక్షించాలని డీఈవో వాసంతి కోరారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్‌ను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థి నేత్రదానం

పర్వతగిరి, జూలై 4: ఓ విద్యార్థి తాను చనిపోతూ మరో ఇద్దరికి చూపునిచ్చాడు. వివరాల్లోకి వెళ్తే.. పర్వతగిరి శివారు దేవీలాల్‌తండాకు చెందిన గుగులోత్ యాకూబ్ కుమారుడు బీక్యా నాయక్(19) డిగ్రీ సెకండియర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడు. మనస్తాపం చెందిన అతడు ఈ నెల 1న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి నేత్రాలను రామాయమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఐ బ్యాంక్‌కు దానం చేశారు. బీక్యానాయక్ చనిపోతూ మరో ఇద్దరికి చూపును ప్రసాదించడంపై అతడి కుటుంబ సభ్యులను అభినందించారు.

యువకుడి ఆత్మహత్య

రంజిత్(ఫైల్)

చెన్నారావుపేట, జూలై 4: అమీనాబాద్‌కు చెందిన చీర రంజిత్(22) ఆంధ్ర ప్రదేశ్‌లోని కడపలో ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రంజిత్ బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న రంజిత్.. తన మిత్రుడి వివాహం కోసం కడపకు వెళ్లినట్లు పేర్కొన్నారు. రంజిత్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నాయొక్క క్లయింటు అయిన వొంటెల నమ్రతారెడ్డి, తండ్రి: వొంటెల రాంనర్సింహారెడ్డి, వయస్సు: 37 సం॥లు, నివాసము: ఇంటి నెం.2-5-44, బి.కె.రెడ్డి కాలనీ, వాటర్ ట్యాంక్, హనుమకొండ జిల్లా గారు తనకు చెందిన స్థిరాస్తి ఖాళీ ప్లాటు నెం. 228, సర్వే నెం. 27 (పార్ట్), విస్తీర్ణం: 244 చ॥గ॥ పర్వతాపూర్ గ్రామం, ఘట్కేసర్ మండలం, రంగారెడ్డి గల రిజిష్టర్ సేల్ డీడ్ దస్తావేజు నెం. 3208/1997, తేది: 03-12-1997 ద్వారా M/s. సాయి ఐశ్వర్య ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గారి నుండి ఖరీదు చేయబడిన దస్తావేజుతో పాటు లింక్ డాక్యుమెంట్లు రిజిష్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 225/1997, తేది: 22-01-1997 మరియు ఇతర దస్తావేజులను ఫోటోకాపీలు తీసుకొనుటకు వెళ్లిన క్రమంలో పని ముగించుకొని ఇంటికి బయలుదేరగా అన్ని దస్తావేజులను సరిచూసుకోగా పైన తెలిపిన దస్తావేజులు కనిపించకుండా పోయినవి. దస్తావేజుల కొరకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేనందున పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు ఎక్కడా లభించనందున ఇట్టి విషయమై నా క్లయింటు తేది: 10-06-2024న సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది.

కావున సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నాయొక్క క్లయింటుకు సంబంధించిన పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికినచో మరియు దొరికిన వ్యక్తులు అట్టి దస్తావేజులతో ఎలాంటి లావాదేవీలు జరిపినచో నాయొక్క క్లయింట్‌నకు ఎలాంటి సంబంధం ఉండదు మరియు అట్టి దస్తావేజులతో ఎవరైనా ఎలాంటి లావాదేవీలు జరిపినచో అట్టి వారిపై నా క్లయింటు తీసుకోబోయే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు పూర్తి బాధ్యులు కాగలరు.
తేది: 04-07-2024,
ఇట్లు: **సి.విద్యాసాగర్ రెడ్డి,** అడ్వకేట్,
ఇంటి నెం. 1-7-427/1, రెవెన్యూ కాలనీ, సుబేదారి, హనుమకొండ జిల్లా. సెల్: 9849169060.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST DOCUMENT

★I, MOTHUKURI MAHENDER, S/O. LATE. M.LAXMAN RAO, R/o. H.No. 2-8-638/1/1, Bhavani Nagar, NGO's Colony, Hanumakonda Dist., Lost my **Original document bearing No. 12766/2007, Dt. 25-07-2007,** while copying in xerox at Subedari, Hanmakonda, and not traced out till today. If anybody found please cont. above address.
NTW-00

WANTED

★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్** నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఉత్తమ సేవలతో రాజకీయ అవకాశాలు

- జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి
- ముగిసిన జడ్పీటీసీల పదవీకాలం
- సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం
- చైర్‌పర్సన్, జడ్పీటీసీలకు ఘన సన్మానం
- పాల్గొన్న అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రాధికగుప్తా

జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిని సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వరంగల్, జూలై 4(నమస్తేతెలంగాణ): ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారా నాయకులకు రాజకీయ అవకాశాలు లభిస్తాయని వరంగల్ రూరల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. జడ్పీ చైర్‌పర్సన్‌గా ఐదేళ్ల పదవీకాలం సంతృప్తిగా సాగడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన జడ్పీటీసీలు, అధికారులకు జ్యోతి ధన్యవాదాలు తెలిపారు. జడ్పీ పాలక వర్గం ఐదేళ్ల పదవీకాలం గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ముందుగా చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అధ్యక్షతన జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు అనేక సమస్యలను ప్రస్తావించారు. పలు అంశాలపై సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రధానంగా 2023-24 ఆర్థిక సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నుంచి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని, తమకు రావాల్సిన ఏడు నెలల వేతనాలను చెల్లించాలని జడ్పీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు వివిధ మండలాల్లో చేపట్టిన కుల సంఘాల కమ్యూనిటీ హాళ్లకు బిల్లులు చెల్లించాలని. కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను రద్దు చేయకుండా ప్రారంభించాలని కోరారు. అనంతరం జడ్పీ సీఈవో రాంరెడ్డి అధ్యక్షతన సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి జిల్లాలోని జడ్పీ వైస్ చైర్మన్ ఏ శ్రీనివాస్, జడ్పీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, ప్రభుత్వ శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు.

పునర్విభజనతో అవకాశం

తాను 18 ఏళ్ల క్రితం జీడబ్ల్యూఎంసీ పరిధిలో కార్పొరేటర్‌గా గెలిచి మేయర్ అభ్యర్థిగా బరిలో నిలిచినా అవకాశం దక్కలేదని జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. అప్పుడు కార్పొరేటర్‌గా ప్రజలకు సేవలు అందించానన్నారు. జడ్పీటీసీ సభ్యుల సహకారంతో తాను చైర్‌పర్సన్‌గా ఎంపికయ్యానని, పరిపాలనా సౌలభ్యం కోసం కేసీఆర్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేపట్టి జిల్లాల సంఖ్యను 33కు పెంచడం వల్ల తనకు జడ్పీ చైర్‌పర్సన్‌గా అవకాశం వచ్చిందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన నేపథ్యంలో మహిళలకు విస్తృతంగా రాజకీయ అవకాశాలు దక్కుతాయని గండ్ర జ్యోతి అభిప్రాయపడ్డారు. జిల్లాలో ఐదేళ్ల కాలంలో రూ. 16 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, ఒక్కో జడ్పీటీసీకి అభివృద్ధి పనుల కోసం రూ. 90 లక్షల వరకు అందించామని వివరించారు. ప్రస్తుతం గ్రామాల్లో 500 మందికి ఒక పారిశుధ్య కార్మికుడు సేవలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. తద్వారా గ్రామాలు పరిశుభ్రంగా మారినట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, కృషి చేసినట్లు చెప్పారు.

సమన్వయంతో సక్సెస్

జిల్లాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయడం వల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమయ్యాయని గండ్ర జ్యోతి తెలిపారు. వివిధ అభివృద్ధి పనుల కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందించామన్నారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ పదవీకాలం ముగిసిన సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, జడ్పీటీసీలు, ఎంపీపీలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఉత్తర్వులు జారీ చేశారని, వాటి ప్రాతిపదికన అధికారులు విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రామాణికంగా తీసుకొని మానవతాకోణంలో స్పందించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. పదవీకాలం పూర్తి చేసుకున్న జడ్పీటీసీలు, ఎంపీపీలను జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. జడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, జడ్పీలో బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, జడ్పీటీసీలు, ఎంపీపీలకు అధికారులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అంతకుముందు జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు ఆయా మండలం, గ్రామాల ప్రజాప్రతినిధులతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డీఏవో ఉషాదయాళ్, డీఈవో వాసంతి, డీఎంవో ప్రసాదరావు, ఉద్యానశాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, మిషన్ భగీరథ, పీఆర్ ఈఈలు వెంకటరమణారెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

నా ఆత్మహత్యకు వేధింపులే కారణం..

డైరీలో రాసుకొని ఒకరి బలవన్మరణం

రాజ్‌కుమార్(ఫైల్)

కరీమాబాద్, జూలై 4: కొందరి వేధింపుల వల్ల వరంగల్ రంగశాయిపేటకు చెందిన ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. వనం రాజ్‌కుమార్(38) నుంచి కొందరు డబ్బులు వసూలు చేశారు. అయితే, వారికి బాకీ లేకున్నా బలవంతంగా అప్పు పత్రాలు రాసుకున్నారు. తాను కేవలం ఇద్దరికి మాత్రమే డబ్బులు ఇవ్వాలని, తన బ్యాంకు ఖాతాలో నుంచి డబ్బులు తీసి వారికి ఇవ్వాలని తన డైరీలో రాసుకున్నాడు. తన మరణానంతరం మృతదేహాన్ని కేఎంసీకి అప్పగించాలని డైరీలో పేర్కొనట్లు తెలిసింది. కొందరు వ్యక్తుల వేధింపుల వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాజ్‌కుమార్ డైరీలో రాసుకున్నాడని స్థానికంగా సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నది. కాగా, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రాజ్‌కుమార్‌ను ఇబ్బందులకు గురిచేసిన వారిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. డైరీని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

కరీమాబాద్/కాశీబుగ్గ/నర్సంపేటరూరల్, జూలై 4: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు పాటుపడాలని వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి పిలుపునిచ్చారు. గురువారం డివిజన్‌లోని డీకే నగర్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని డీకేనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండె రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పోచ్చమ్మమైదాన్ జంక్షన్‌లో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఓర్సు రాజు, ప్రధాన కార్యదర్శి వలబోజు వెంకన్న, ఉపాధ్యక్షుడు పరికరాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోరబోయిన కుమారస్వామి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్యకు నర్సంపేటలో నివాళులర్పించారు. పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, నాయకులు కందికొండ రాజు, కత్తి కట్టయ్య, పెండ్యాల సారయ్య, సూరయ్య, బాబు, స్వప్న, యాదగిరి, నాగమణి, యాకలక్ష్మి, విలియం కేరి, రాధ, నర్సింహరాములు పాల్గొన్నారు.

పాఠశాలల బంద్ విజయవంతం

చెన్నారావుపేట/నల్లబెల్లి/నర్సంపేటరూరల్, జూలై 4: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రవి కోరారు. విద్యా సంస్థల బంద్‌లో భాగంగా గురువారం చెన్నారావుపేట మండలంలోని పాఠశాలల వద్ద బంద్ పాటించారు. నల్లబెల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ పాటించాయి. మండలకేంద్రంలో ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నర్సంపేట మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేశ్ ఆధ్వర్యంలో బంద్‌ను పర్యవేక్షించారు.

కబడ్డీ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నర్సంపేట రూరల్, జూలై 4: నర్సంపేట జోన్ (నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి) కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం నర్సంపేటలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గండి నర్సయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, రాంరెడ్డి, కోశాధికారి ముఖర్జీ, సహాయ కార్యదర్శులు మల్లికార్జున్, సాంబమూర్తి వ్యవహరించారు.

విద్యార్థులకు సీఐ అభినందనలు

గిర్మాజీపేట, జూలై 4: ఆటోలో తమకు కనిపించిన సెల్‌ఫోన్‌ను 5వ తగరతి చదువుతున్న శివ, 9వ తరగతి చదువుతున్న సాయికృష్ణ అనే అన్నదమ్ములు ఆటోడ్రైవర్ రవికుమార్‌తో కలిసి గురువారం ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐ శివకుమార్‌కు అప్పగించారు. బాలుర నిజాయితీకి మెచ్చి సీఐ అభినందించారు. అనంతరం బాధితురాలిని స్టేషన్‌కు పిలిపించి శివ చేతులమీదుగా సెల్‌ఫోన్ అందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శివ, సాయికృష్ణ మాదిరిగానే ప్రతి విద్యార్థి నిజాయితీగా ఉండాలని సూచించారు.

ఘనంగా ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

రాయపర్తి: అన్నదానం చేస్తున్న బిల్ల సుధీర్‌రెడ్డి దంపతులు

వర్ధన్నపేట/పర్వతగిరి/రాయపర్తి, జూలై 4: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను గురువారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సిలువేరు కుమారస్వామి, కొండేటి శ్రీనివాస్, జన్ను రాములు, గోపాల్‌నాయక్, చందర్‌రావు, సంపత్, రాజు, కంజర్ల రవీందర్, లక్ష్మణ్, సురేశ్ పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరిలో ఎర్రబెల్లి జన్మదిన వేడుకలను మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, పర్వతగిరి పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితెందర్‌రెడ్డి, సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ రాజు, మాజీ సర్పంచ్‌లు అమడగాని రాజు, తౌటి దేవేందర్, విజయలక్ష్మీ సంపత్, శ్రీనివాస్, నాయకులు బాబు, దుర్గారావు, చిన్న మాధవరావు నిర్వహించారు. అంతేకాకుండా బీఆర్ఎస్ నాయకుడు చింతపట్ల సోమేశ్వర్‌రావు తదితరులు పర్వతగిరిలో 500 మందికి అన్నదానం చేశారు. ఎర్రబెల్లి బర్త్ డే సందర్భంగా రాయపర్తిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్ సారథ్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, ఆకుల సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి-ఉషశ్రీ దంపతులు హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని బధిరులకు అన్నదానం చేశారు. బీఆర్ఎస్ నాయకులు పోగులకొండ వేణు, సింహాద్రి పాల్గొన్నారు.

'పదేకరాల వరకు రైతుభరోసా ఇవ్వాలి'

గీసుగొండ : సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీధర్

గీసుగొండ, జూలై 4: పదేకరాల వరకు రైతుభరోసా ఇవ్వాలని గీసుగొండ, ఊకల్ సొసైటీ చైర్మన్లు రడం శ్రీధర్, వీరస్వామి అన్నారు. ఆయా సొసైటీ కార్యాలయాల్లో రైతుభరోసా పథకంపై గురువారం రైతుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాలని కోరారు. పత్తి, మక్కజొన్న పంటలకు క్వింటాల్‌కు 500 బోనస్‌ను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాస్, ఏవో హరిప్రసాద్‌బాబు, మేనేజర్ శ్రీనివాస్, ఏవో శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

సంగెం: కాపులకనపర్తి రైతు సహకార సంఘంలో అత్యవసర సమావేశాన్ని చైర్మన్ దొమ్మాటి సంపత్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు రైతుభరోసా కోసం సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువులు, గుట్టలు, కుంటలు, రియల్ ఎస్టేట్ భూములకు కాకుండా సాగు చేసే భూములకు పదేకరాల వరకు పెట్టుబడి సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏవో చట్ల యాకయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కీరూనాయక్, ఏఈవో లావణ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పర్వతగిరి : కల్లెడ పీఏసీఎస్‌లో గురువారం సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా పథకంపై రైతుల నుంచి సలహాలు. సూచనలను డీసీవో బీ సంజీవ రెడ్డి, నోడల్ అధికారి కీరూనాయక్, ఏవో ప్రశాంత్‌కుమార్ నేతృత్వంలో సేకరించారు.

ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజం

హెచ్ఎం సతీశ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

నర్సంపేటరూరల్, జూలై 4: ప్రతి ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజమని ఎంఎన్‌వో కొర్ర సారయ్య అన్నారు. పట్టణంలోని రామాలయ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వి.సతీశ్‌కుమార్ స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతిపై చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జడ్పీహెచ్ఎస్‌కు వెళ్లారు. ఈ మేరకు గురువారం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం శోభ, 14వ వార్డు కౌన్సిలర్ విజయ్‌కుమార్, టీచర్లు రవీందర్, వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ కమిటీ చ